


ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 30-11-2025 | పేజీలు: 16




స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపి వైపు

# ప్రజలు మొగ్గు చూపేనా!



## బిఆర్ఎస్ పాలనలో పెరిగిన రాష్ట్ర అప్పుల గణాంకాలే నిజానిజాలు

| | |
|---|---|
| 2014లో తెలంగాణ రాష్ట్రానికి మొత్తం అప్పు | 63,000 కోట్లు |
| 2023 నాటికి రాష్ట్ర మొత్తం అప్పు | 3,320 లక్షల కోట్లు |
| అప్పు పెరుగుదల | 5 రెట్లు |
| వడ్డీ చెల్లింపుల పెరుగుదల | 2014లో 7,500 కోట్లు<br>2023లో 21,000 కోట్లు |

అభివృద్ధి కంటే ఎక్కువగా అప్పులు పెంచిన పరిపాలన ఆర్థిక నిపుణుల అభిప్రాయం ఇదే.

అనాలోచిత ప్రాజెక్టులపై వందల కోట్ల వృథా పలువురు నిపుణులు పేర్కొన్న ప్రధాన అభ్యంతరాలు కాళేశ్వరం ప్రాజెక్టు

మొత్తం అంచనా వ్యయం 80,000 కోట్లు కానీ అధికారిక -అసాధికార సమాచారం ప్రకారం ఖర్చు: 1.20 లక్షల కోట్లు దాటినట్లే నిర్మాణ లోపాలు,డిజైన్ తప్పిదాలు కారణంగా పలు పంప్‌హౌస్‌లు పనిచేయక నిలిచిపోయాయి.

ఈ ప్రాజెక్టు వల్ల సంవత్సరానికి 7,000 కోట్ల పైగా నిర్వహణ భారం.ప్రయోజనం తక్కువ - వ్యయం ఎక్కువ-ఇదే ప్రజా అభిప్రాయం.

తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వందలాది హామీలను అమలు చేయకుండా ప్రజా ధనాన్ని అనాలోచిత ప్రాజెక్టులపై వృథా చేసిందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అభివృద్ధి పేరిట అమలు చేసిన పలు భారీ ప్రాజెక్టులు ఆర్థిక లాభం ఇవ్వకపోగా,రాష్ట్ర అప్పులను భారీగా పెంచాయి.

2లో



# పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు

2లో

- చివరి రోజు నామినేషన్ కేం ద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎ స్పి
- భారీ ఎత్తున క్యూ కట్టిన జనం, పటిష్ట బందోబస్తు ఏర్పాటు
- ఎన్నికల నియమావళి అమలు చేయాలని ఆదేశాలు
- జిల్లా వ్యాప్తంగా నాలుగుచెక్పో స్టులు నిర్వహిస్తుండగా, అందు లో మూడు అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్

# తెగిస్తేనే వచ్చింది తెలంగాణ

కేసీఆర్ సచ్చుడో - తెలంగాణ వచ్చుడో నినదించిన రోజు

తెలంగాణ తల్లికి నివాళుల ర్పించిన మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

2001 లో డిగ్రీ విద్యార్థిగా కేసీ ఆర్ చే జెండా కార్యక్రమం నిర్వహించాం: ఎమ్మెల్యే అనిల్ జాదవ్





2లో



# పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 29,( ప్రజా జ్యోతి):** జిల్లాలో గ్రామపంచాయతీ ఎ న్నికలకు పకడ్బందీగా పోలీసు చర్యలు చేపడుతున్నట్టు, ఎన్ని కల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అధి కారుల ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడతలో చివరి రోజు నామి నేషన్ సందర్భంగా శు క్రవారం ఇచ్చోడ గ్రామపంచాయతీ కా ర్యాలయంలో నిర్వహిస్తున్న చి వరి నామినేషన్ ప్రక్రియను జి ల్లా ఎస్పీ పరిశీలించారు. చివరి రోజు కావడంతో భారీ ఎత్తున ప్రజలు క్యూ కట్టి తమ గ్రామ పంచాయతీల పరిధిలో తమ సత్తా చాటుకోవడానికి నామినే షన్ దాఖలు చేయడం తో, నా మినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఇచ్చోడ గ్రామ పం చాయతీ భవనంలో ఇచ్చోడ, దుబాయ్ పేట్, అడేగామా కె, అడేగామా బి గ్రామాల నామినే షన్ ప్రక్రియ జరుగుతుంది. దా ని పరిశీలించి ఎలాంటి సమస్యలు రాకుండా ప్రశాంత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ పూర్తి కావాలని అధికారుల ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా నాలుగు చెక్పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని




అందులో మూడు అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ లు జైనథ్ పిప్పర్ వాడ, బోథ్ ఘన్పూర్, తలమడుగు లక్ష్మీపూర్ లలో అదే విధంగా జాతీయ రహదారిపై నేరడిగొండ నందు రోల్ మామడ చెక్పోస్ట్ ద్వారా ఎన్నికలలో ప్రభావితం చేయకుండా డబ్బు, మద్యం, ఇతరత్రా సామాగ్రి తరలకుండా పర్యవేక్షించడం జరుగుతుంది. ఎన్నికల ప్రక్రియ మొదలు కావడంతో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి తగు చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికలలో సమస్యలు సృష్టించే వారిని గుర్తించి బైండోవర్ చేస్తూ కట్టడి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ సిఐ బండారి రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపి వైపు ప్రజలు మొగ్గుచూపేనా!



**మంచిర్యాలరూరల్ నవంబర్29(ప్రజాజ్యోతి)**

దేశవ్యాప్తంగా బీజేపీ పార్టీ కేంద్రంలోని అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, ప్రాంతీయ పార్టీ ప్రభుత్వాలను పడగొట్టి అధికారంలోకి రావడంపై తీవ్ర విమర్శలు ఉన్నాయి.మహారాష్ట్రలో రెండు సంవత్సరాల్లో రెండు ప్రభుత్వాలు పడగొట్టారు.ఎంపీల, ఎమ్మెల్యేల కొనుగోలు రాజకీయాలు బహిరంగ రహస్యంగా మారాయి.ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదం కలిగించే చర్యగా రాజ్యాంగ నిపుణులు అభివర్ణించారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ %-% దేశ ఆర్థిక భద్రతకు ముప్పు బీజేపీ ప్రభుత్వం దేశ ఆర్థిక మూల స్తంభాలైన ప్రభుత్వ రంగ సంస్థలను క్రమంగా ప్రైవేటీకరణ చేయడం పెద్ద సంస్థల లాభాల కోసమేనని ఆర్థిక విశ్లేషకులు చెబుతున్నారు.

**ప్రభుత్వ రంగ సంస్థల స్థితిగతులు!**

రైల్వే: మౌలిక సేవలలో ప్రైవేట్ ప్రవేశంతో టికెట్ ఛార్జీలు పెరుగుతాయనే భయం.

ఎల్ఐసి: 2022లో జరిగిన ఐ. పి.ఓ తర్వాత ప్రభుత్వ వాటా తగ్గింపు %-% భవిష్యత్ పాలసీహోల్డర్ల భద్రతపై ప్రశ్నలు.

బీఎస్ఎన్ఎల్: 4జి, 5జి లలో పెట్టుబడులు తగ్గడంతో పోటీకి రాలేక కష్టాల్లో.

ఏరోస్పేస్, డిఫెన్స్: ప్రైవేటీకరణతో వ్యూహాత్మక భద్రతపై సందేహాలు.ప్రైవేటు లాభాల కోసం ప్రజల ఆస్తులను అమ్మేస్తున్నారనే ఆరోపణలు పెరుగుతున్నాయి.

2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ? %-% యువతను మోసం చేసిన వాగ్దానం2014లో చేసిన ప్రధాన హామీ:“ప్రతి సంవత్సరం 2 కోట్లు ఉద్యోగాలు అందిస్తాం” వాస్తవానికి 2014%-%2023 వరకు సృష్టించిన కొత్త ప్రభుత్వ ఉద్యోగాలు: 5.5 లక్షల కన్నా తక్కువ (అన్ని రాష్ట్రాలు, కేంద్రం కలిపి) నిరుద్యోగుల సంఖ్య: 3.1 కోట్లు 4.8 కోట్లకు పెరిగింది.దేశవ్యాప్త నిరుద్యోగం: 7.5% సగటు ఉన్నట్టు తెలుస్తుంది.వాగ్దానం మాటల్లోనే యువత నమ్మకం మోసపోయింది. నల్లధనం తిరిగి తెస్తామని ఇచ్చిన మాట %-% వాస్తవంలో శూన్యం!2014లో బీజేపీ చేసిన బిగ్ ప్రామిస్:“విదేశాల్లోని నల్లధనం తెప్పించి ప్రతి పేద కుటుంబ జన్ ధన్ ఖాతాలో ?15 లక్షలు జమ చేస్తాం.”10 సంవత్సరాల తర్వాత పరిస్థితి:కేవలం 0.1% నల్లధనం మాత్రమే ట్రాక్ చేయబడింది.జన ధన్ ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదు %-% ప్రజలు మర్చిపోలేని మోసం.బిఆర్ఎస్, బీజేపీ వంటి పెద్ద పార్టీలు ఎన్నికల సమయంలో మాయమాటలు, గాలిపట వాగ్దానాలు చేసి ప్రజల్ని నమ్మబలికుతున్నాయి.అధికారం వచ్చిన తర్వాత ప్రాజెక్టులే కాదు, ప్రజల భవిష్యత్తే రాజకీయాల బలయ్యే పరిస్థితి ఏర్పడింది.ప్రజలు ఓటు వేసే ముందు వాగ్దానాలు కాదు.వాటి అమలుపై గత రికార్డులు చూసుకోవాల్సిన సమయం వచ్చిందని ప్రజలు గ్రామాలలో చర్చించుకుంటున్నారు.



# తెగిస్తేనే వచ్చింది తెలంగాణ

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 29, (ప్రజా జ్యోతి):** దీక్షా దివాస్ సందర్భంగా ఆది లాబాద్ జిల్లా కేంద్రంలోని బీ ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్ష దివాస్ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి జోగు రామన్న తో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కేసీఆర్ తెలంగాణ రా ష్ట్రం కోసం చేసిన ఫోటో గ్యాల రీని వీక్షించి అనంతరం ఆయ న చేసిన త్యాగాలను, రాష్ట్రం సాధించిన తర్వాత ప్రగతిని, నాయకులతో కలిసి వీక్షించా రు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లా డుతూ ఏర్పాటు చేసిన తెలం గాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా 2009 నవంబర్ 29 నాడు కేసీ ఆర్ సచ్చుడో - తెలంగాణ వ చ్చుడో అనే నినాదంతో కేసీఆ ర్ ఆమరణ నిరాహారదీక్ష చేసి నేటికి 16 ఏండ్లు గడిచాయని అన్నారు. ఆనాడు కేసీఆర్ చేసిన ప్రాణ త్యాగ ప్రయత్నం వల్లనే ఈరోజు తెలంగాణ రా ష్ట్రం ఏర్పడి అభివృద్ధి, ప్రగతి సాధించిందన్నారు. టి బీజేపీ, టి కాంగ్రెస్ లకు పదవులు కేసీఆర్ పెట్టిన భిక్ష అని అన్నా రు. కేసీఆర్ ఆనాడు ఉద్యమం ప్రారభించకపోయి ఉంటే ఈ కాంగ్రెస్ నాయకులను ఎవరై నా గుర్తు పట్టేవారా అని అన్నా రు. 2001 లో కేసీఆర్ ఛలో ఢి ల్లీ కార్యక్రమం నిర్వహించిన ప్పుడు ఆనాడు తాను డిగ్రీ వి ద్యార్థి గా నెరడిగొండ లో కేసీఆ ర్ చేతుల మీదుగా జెండా కా ర్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.

## ఇచ్చోడ మాజీ సర్పంచ్ పెరు మాళ్ల నారాయణ మృతి

**ఇచ్చోడ, నవంబర్ 29, (ప్రజా జ్యోతి):** నాయక పోడు గిరిజన ఆదివా సి తెగ నుంచి పేద కుటుంబం లో పుట్టి అంచలంచలుగా ఎ దు గుతూ ఇచ్చోడ గ్రామ పం చా. యతీకి నామినేట్ సర్పం చ్ పంచాయతీ సర్పంచ్ గా ఎ న్నికైన పేరుమాళ్ల నారాయణ సర్పంచ్ గా అందించిన సేవలు మరువలేనివి. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రా నికి చెందిన మాజీ సర్పంచ్ పేరుమాళ్ల నారాయణ శనివా రం రాత్రి 10 గంటల సమయం లో ఆ కాలం మృతి చెందారు. అయినా మృతి చెందిన వార్త దానంలా వ్యాపించడంతో మం డలానికి చెందిన పలువురు అభిమానులు, స్నేహితులు బంధువులు దిగ్భ్రాంతికి గుర య్యారు. నారాయణ ఒక పేద నిరుపేద కుటుంబంలో జన్మిం చి అంచలంచలుగా రాజకీ యంగా ఎదుగుతూ నాయక పోడు ఆదివాసి గిరిజన జాతి చెందిన పేరు మండల నారా యణ కథ తెలుగుదేశం ప్రభు త్వ హాయంలో పిఎస్ చైర్మన్గా ఇచ్చోడ మేజర్ గ్రామపంచాయతీ నామినేట్ సర్పంచ్ గా అనంతరం సర్పంచ్ గా మీ ఇచ్చోడ మేజర్ గ్రామపంచాయతీకి సర్పంచ్గా విశేష సేవలు అందించి గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. తెలుగుదేశం ప్రభుత్వంలో మంచి నాయకుడిగా లీడర్ గా పేరు సంపాదించుకున్న అయినా. తర్వాత జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో రెండుసార్లు ఇచ్చాడా మేజర్ గ్రామపంచాయతీకి సర్పంచ్ గా పోటీ చేసి ఓటమి పొందారు. గత 25 సంవత్సరాలుగా తెలుగుదేశం భారతీయ జనతా పార్టీ కార్యకర్తగా పనిచేస్తూ సామాన్య కార్యకర్త నుంచి సర్పంచ్ స్థాయికి ఎదిగిన పెరుమానుల నారాయణ ప్రస్తుతము ఇచ్చోడా పట్టణ విడిసి అధ్యక్షులుగా ఉన్నారు అయనా ఆకాల మృతి గురి కావడం తెలుగుదేశం కాంగ్రెస్ బి ఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకులు ఇచ్చారం వ్యక్తం చేశారు. నారాయణ అందరితో సాధారణ వ్యక్తిగా కలిసిమెలిసి ఉండే వ్యక్తి అకాల మృతి చెందడం నమ్మలేకపోతున్నారు. అది నా అకాల మృతి ఒక మంచి నాయకున్ని కోల్పోవడం చాలా బాధాకరమని స్నేహితులు బంధువులు పలు పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.


# ఎన్నికల సందర్భంగా బస్సులలో కార్లలో తనిఖీలు

**ఖానాపూర్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి ) :** త్వరలో జరగనున్న సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల కోడ్ సందర్భంగా ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల్లోని ముఖ్య రహదారుల్లో బస్సు వివిధ వాహనాలు కార్లలోనూ తనిఖీలు చేస్తున్నారు స్థానిక పోలీసులు మండల స్థాయి అధికారులు ఎంపీడీవో రమాకాంత్ ఎమ్మార్వో సిబ్బంది రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మహేష్, సత్యనారాయణ తో పాటు ఎంపీఓ చిక్యాల రత్నాకర్ రావు పలువురు సిబ్బంది వాహనాలను అతి విస్తృతంగా ప్రయాణికుల బ్యాగులు మూటల్లో పాటు కారులో వెళుతున్న వివిధ వ్యక్తులను పూర్తిగా తనిఖీ చేసి 50 వేల కన్నా ఎక్కువ డబ్బులు ఉన్నట్లయితే ఎన్నికల కోడ్ను విరుద్ధంగా వ్యవహరించి నట్లు గుర్తించి ఆ నగదు సొమ్ము పూర్తి వివరాలు తెలిపే వరకు జప్తి చేయడం జరుగుతుందని తెలిపారు జత అయిన డబ్బుకు సంబంధించిన సరైన ఆధారాలు రుజువు చేసినట్లయితే తిరిగి డబ్బు వాపస్ చేయడం జరుగుతుందన్నారు ఎన్నికలు



జరిగే వరకు ప్రలోభాలకు ఇతరత్రా ఓటర్లను ఆకట్టుకునేందుకు డబ్బులు పంచే ప్రక్రియ ఉంటుందన్న ప్రభుత్వ నిబంధనలతో లోకల్ పోలీసులతోపాటు మండల స్థాయి వివిధ శాఖల అధికారులు సిబ్బందులు తనిఖీలు చేస్తారని ఎంపీడీవో రమాకాంత్ తెలిపారు

# అన్ని గ్రామాల అభివృద్ధికి తన వంతుగా కృషి





**ఎమ్మెల్యే పాయల్ శంకర్ సమ క్షంలో పలువురు బీజేపీలో చేరి క**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 29, (ప్రజా జ్యోతి):** అన్ని గ్రామాల సమానాభివృద్ధి కి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అ న్నారు. కేంద్రంలోని మోదీ ప్ర భుత్వ పాలనకు ఆకర్షితులై ఎంతోమంది బిజెపిలో చేరుతు న్నారని పేర్కొన్నారు. శనివా రం బోరజ్ మండలంలోని రాం పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లింగన్న, మాజీ ఉప సర్పంచ్ నందు తో పాటు సింగి ల్ విండో డైరెక్టర్లు, పలువురు బీజేపీ లో చేరారు. ఈ సంద ర్భంగా వారికి ఎమ్మెల్యే కండు వాలను కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే పాయల్ శంకర్ మాట్లా డుతూ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థుల కు మద్దతు ఇవ్వాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా ఎన్నికై న బీజేపీ పంచాయితీలకు రూ. 25 లక్షలు అందజేసేందు కు తనవంతుగా కృషి చేస్తాన ని హామీ ఇచ్చారు. గ్రామానికి మంచి చేయాలనే సదుద్దేశంతో బిజెపిలో చేరిన వారందరికీ తన పూర్తి మద్దతు ఉంటుంద ని అన్నారు. ప్రజలతో మమే కమై గ్రామ అభివృద్ధికి పాటు పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రమేష్, నాందేవ్, సన్నీ, అశోక్ రెడ్డి, రమేష్, గట్టిక క్రాంతి, తది తరులు పాల్గొన్నారు.

# బలవంతపు చేరికాలు మాను కోవాలి

అధికారాన్ని దుర్వినియోగం చేస్తే సహించబోము

మేము ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీకి కట్టుబడే ఉంటాం

మాజీ సర్పంచ్, గ్రామ పటేళ్లు

కట్టర్ బీఆర్ఎస్ నాయకులు బలవంతంగా

కాంగ్రెస్ లో చేర్చ డం సిగ్గు చేటు

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ , నవంబర్ 29 (ప్రజా జ్యోతి):** నెరడిగొండ మండలంలోని నాగ మల్యాల్ తాజా మాజీ సర్పంచ్ భీముడు, నారాయ ణ, గ్రామ పటేళ్లు గంగారాం, తోట గంగాధర్, గంగారాం ల ను ఈరోజు కాంగ్రెస్ పార్టీలో బలవంతంగా చేర్చారని మాజీ సర్పంచ్ భీముడు అన్నారు. తాము ఎల్లప్పుడూ బీఆర్ఎస్ పార్టీకి కట్టుబడే ఉంటామని తే ల్చిచెప్పారు. మమ్మల్ని బల వంతంగా కాంగ్రెస్ పార్టీ కండు వా కప్పారని అన్నారు. ఈ సం దర్భంగా చేరిన వారు తిరిగి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల ఓటమిని ఒ ప్పుకుంటూ బీఆర్ఎస్ పార్టీ తాజా మాజీ సర్పంచ్ లను పటేళ్లను బలవంతంగా కాంగ్రె స్ లో చేరికలు చేసు కుంటుంద ని అన్నారు. అధికారం ఉంది కదా అని మా నాయకులను బలవంతం చేస్తే సహించ బో మని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, అనిల్ యాదవ్, రాథోడ్ సురేందర్, సోమేశ్, ఆత్మరాం, కైలాష్, ఇందల్, సంతోష్ తది తరులు ఉన్నారు.



# ఆదిలాబాద్ జిల్లా కార్యకర్తల సన్నాహక సమావేశం విజయ వంతం చేయండి"

**డీసీసీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 20, (ప్రజా జ్యోతి):** తేదీ 30న నవంబర్ ఆదివారం ఉదయం 11.30 గంటలకు అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ని పట్టణంలోని టిఎన్ జీ ఓ సెం ట్రల్ గార్డెన్ లో అదిలాబాద్ జి ల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమా వేశం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్య క్షులు నరేష్ జాదవ్ నేతృత్వం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకులతో పాటు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు, ఇట్టి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ది గ్విజయంగా రెండు సంవత్సర ములు పూర్తి చేసుకున్న శుభ తరుణంలో డిసెంబర్ మొదటి వారంలో చేపట్టబోతున్న కార్య క్రమాతో పాటు మన రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవం త్ రెడ్డి యొక్క పర్యటన తో పాటు డిసెంబర్ మాసంలో నిర్వహించే స్థానిక సంస్థల (సర్పంచ్) ఎన్నికల సందర్భం గా కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థుల గెలుపు విషయంలో అందరి యొక్క అభిప్రాయాల తో సమన్వయం చేస్తూ సమా వేశము ఏర్పాటు చేయడమై నది కావున దయచేసి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, స మావేశానికి సకాలంలో విచ్చేసి కార్యక్రమాలను జయప్రదం చే యవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

# చెత్తను కాల్చొద్దుబి ప్లాస్టిక్ ను నిషేధించాలి

**శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో వాల్ పోస్టర్ ల ఆవిష్కరణ**



**ఇచ్చోడ, నవంబర్ 29, (ప్రజా జ్యోతి):** ఇచ్చోడ మండల కేంద్రము లో ని స్థానిక సుభాష్ నగర్ శ్రీ సర స్వతి శిశు మందిర్ పాఠశాల లో ప్రభంధ కారిణి, సమితి స భ్యులు,ఆచార్యులు విద్యార్థు లతో కలిసి పర్యావరణ – పరి రక్షణ కార్యక్రమానికి సంభందిం చిన వాల్ పోస్టర్ లను ఆవిష్క రించారు. ప్రధానాచార్యులు మరోతీ సంతోష్ కుమార్ మా ట్లాడుతూ చెత్తను కాల్ల వద్దని తడి,పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనానికి ఇవ్వా లని అన్నారు. పర్యావరణ పరి రక్షణ లో భాగంగా భవిష్యత్తు తరాలకు మన వంతుగా పర్యా వరణాన్ని కాపాడటానికి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అ న్నారు. ఈ ప్రయత్నం లో అం దరూ భాగస్వాములు కావాల ని కోరారు. తమ పాఠశాల లో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటి ల్స్, లంచ్ బాక్స్ లు వాడేలా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ స భ్యులు ఉత్తర్వార్ రాజేందర్, ఒరగంటి ఇస్తారి, కే.నారాయ ణరెడ్డి, ఆచార్యులు, విద్యార్థు లు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడి ఆచూకీ కనుగొని తల్లి తండ్రుల కు అ ప్పగించిన పోలీసులు



**ఇచ్చోడ, నవంబర్ 29, (ప్రజా జ్యోతి):** ఇచ్చోడ మండల కేంద్రంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహి స్తున్న సమయంలోశివాజీ చౌక్ వద్ద బాలుడు తల్లి తండ్రుల కో సం ఏడ్వడం చూసి స్థానికుల సహకారం తో బాలుని తల్లి తండ్రుల ఆచూకీ కనుగొని సు భాష్ నగర్ కాలనీ కి చెందిన ఆ లకుంట రాము దంపతుల కు మారుడని తెలుసుకుని వారికి సమాచారం అందించి బాలుడి ని వారి తల్లి తండ్రులకు అప్ప గించారు. పోలీసులు ఈ సంద ర్భంగా ఇచ్చోడ సీఐ అంజమ్మ బాలుని తల్లి దండ్రులతో మా ట్లాడుతూ పసి పిల్లల పట్ల చా లా శ్రద్ధ వహించాలని, వారిని జాగ్రత్తగా చూసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏ.ఎస్. ఐ.నానక్ సింగ్, కా నిస్టేబుల్ లు నర్సింగ్, విష్ణు వ ర్ధన్, జయకుమార్, రామచంద్ర తదితరులు ఉన్నారు.

# జిల్లాలో ఆమ్ ఆద్మీ పార్టీ బలోపేతం

- రాజురా సర్పంచ్ తో పాటు పలువురు పముఖులు, గ్రామస్తులు ఆప్‌లో చేరిక
- ఎన్నికల వేళ పార్టీలు మారుతున్న ఆయా పార్టీల క్యాడర్లు, కార్యకర్తలు

**నిర్మల్, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లాలో ఈరోజు ఆమ్ ఆద్మీ పార్టీ రోజురోజుకూ బలోపేతమవుతోంది. దీనికి నిదర్శనంగా, లోకేశ్వర్ మండలం, రాజు రా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి శ్రీ షేక్ ఇలియాజ్ తో పాటు, ప్రముఖ గ్రామ నాయకులు నందగిరి బాలరాజు గౌడ్, ఉషన్న, షేక్ మోషిన్, మరియు గాండ్ల మహేష్ ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. వీరితో పాటు అనేక మంది గ్రామస్తులు కూడా ఆప్ కండువా కప్పుకున్నారు. ఖజిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షులు శ్రీ సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాజురా గ్రామానికి చెందిన కీలక నాయకులు, సర్పంచ్ అభ్యర్థి షేక్ ఇలియాజ్‌తో పాటు పలువురు గ్రామస్తులు ఆమ్ ఆద్మీ పార్టీ విధానాలు, అభివృద్ధి లక్ష్యాలు నచ్చి పార్టీలో చేరారు. జిల్లా అధ్యక్షులు శ్రీ సయ్యద్ హైదర్ వీరందరికీ ఆమ్ ఆద్మీ పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా, పార్టీలో చేరిన నాయకులకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని



ఆయన కోరారు. పార్టీలో చేరిన అనంతరం, నూతన నాయకులు రాజురా గ్రామ ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ లక్ష్యాలు, స్థానిక సమస్యలపై పోరాటం గురించి వివరించారు. జిల్లా అధ్యక్షులు శ్రీ సయ్యద్ హైదర్ మాట్లాడుతూ, ఈ చేరికలతో రాజురా గ్రామంలో ఆమ్ ఆద్మీ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, స్థానిక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ పనిచేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ బైండ్ల శ్రీనివాస్, ట్రెజరర్ శ్రీ అబ్దుల్ సాదిక్, జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీ వినోద్ కుమార్, నిర్మల్ జిల్లా సెక్రెటరీ శ్రీ చిన్నన్న మరియు ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దీక్ష దివస్ కోసం జిల్లా కేంద్రానికి బయలుదేరిన ఖానాపూర్

బి ఆర్ఎస్ నాయకులు

**ఖానాపూర్ నవంబర్ 29 (ప్రజాజ్యోతి ) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం టిఆర్ఎస్ మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇదే రోజు చేసిన దీక్ష దివస్ సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు శనివారం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి జిల్లా కేంద్రానికి బయలుదేరారు ఖానాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ భూక్యా ఝాన్సన్ నాయక్ తో పాటు లంబాడ హక్కుల రాష్ట్ర నాయకులు భరత్ చౌహన్ టిఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు రాజ గంగన్న గౌరీకర్ రాజు తో పాటు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలీల్ చంద్రహాస్ వి డి సి నాయకులు బిసి రాజన్న కొక్కుల ప్రదీప్ తో పాటు వందలాది మంది కార్యకర్తలు జిల్లా కేంద్రానికి బయలుదేరి వెళ్లారు

## టిఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు



**ఖానాపూర్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని సోమార్పేటకు చెందిన బండారు పుష్ప మాజీ బీర్ నంది ఎంపిటిసి మాజీ నీటి సంఘం చైర్మన్ బండారు రవీందర్ లు ఖానాపూర్ టిఆర్ఎస్ అసెంబ్లీ ఇంచార్జ్ భూ ఖ్య ఝాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరడంతో కండువా కప్పి స్వాగతించారు రానన్న స్థానిక సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపు చేస్తామని ఈ సందర్భంగా బండారు పుష్ప రవీందర్లు అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు

## ప్రధాని మోదీ మనకి బాత్ పట్టణ కన్వీనర్ గా ఎనుగందుల నారాయణ

**ఖానాపూర్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి ):** దేశ ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమ ఖానాపూర్ పట్టణ కన్వీనర్ గా ఎనుగందుల నారాయణ ని నియమించినట్లు జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ తెలిపారు. ప్రధాని కార్యక్రమాన్ని పట్టణంలో కార్యకర్తలతో పాటు ప్రజలకు తెలిసే విధంగా కృషి చేయాలని అన్నారు తనపై నమ్మకంతో భాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు పట్టణ మండల స్థాయి బిజెపి నాయకులకు నారాయణ కృతజ్ఞతలుతెలిపారు



## వచ్చే నెల 4న ఆదిలాబాద్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

**ముఖ్యమంత్రి దృష్టికి సమస్య ను తీసుకెళ్లేందుకు సిద్ధమవు తున్న ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ సభ్యులు**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 29, (ప్రజా జ్యోతి):** డిసెంబర్ 4న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ దిలాబాద్ జిల్లాలో పర్యటించ నున్నారు. ఈ మేరకు తమ స మస్యలను ముఖ్యమంత్రి దృ ష్టికి తీసుకెళ్లేందుకు ఏజెన్సీ డీ ఎస్సీ సాధన కమిటీ సభ్యులు సిద్ధమవుతున్నారు.వచ్చే నెల 4 న అదిలాబాద్ జిల్లాలో జరి గే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొ ని, ఏజెన్సీ డీఎస్సీ సాధన కమి టీ తరపున ఒక కీలక విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజే యడం కోసం సిద్ధ మవుతు న్నారు. గత నాలు గేళ్లుగా ఏ జెన్సీ ప్రాంతాలలో 100 % వి ద్య రిజర్వేషన్ అమలు కోసం తమ కమిటీ నిరంతరం పోరా టం చేస్తోంది. రాజకీయ రిజర్వే షన్ విషయంలో 100% అమ లు చేస్తూ, అదే న్యాయవిద్యా రంగాలలో ఇవ్వకపోవడం వల్ల ఏజెన్సీ నిరుద్యోగ యువత తీ వ్రంగా నష్టపోతున్నారు. ఈ నేపథ్యం లో, ముఖ్యమంత్రి పర్యటన లో మా కమిటీతో ఎమ్మెల్యేలు గాని మంత్రులు గాని తప్పని సరిగా సమావేశం ఏర్పాటు చేసి, తమ డిమాండ్ల పై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. ఏజెన్సీ ప్రజల అభ్యర్థ నలను ప్రభుత్వం అత్యంత ప్రా ముఖ్యతతో పరిగణించాలని కోరుతున్నారు.

**ప్రధాన డిమాండ్లు**

విద్యలో 100% రిజర్వేషన్ అ మలు చేయాలి, స్పెషల్ డిఎ స్సీ నోటిఫికేషన్ విడుదల చే యాలి.పాఠశాలల్లో టీచర్స్, లె క్చరర్ పోస్టులు భర్తీ చేయాలి. ఏజెన్సీ ప్రాంతాలకు 100% వై ద్య రిజర్వేషన్ ఇవ్వాలి. ప్రతి మండలంలో 24ఐ7 హాస్పిటల్ ఏర్పాటు చేయాలి. ఆంబులె న్స్, వైద్య సిబ్బంది పెంచాలి ఏజెన్సీ రోడ్లు పూర్తిగా అభివృ ద్ధి చేయాలి.దూర గ్రామాలకు బస్ సర్వీసులు పెంచాలి. తా గునీరు, స్ట్రీట్ లైట్స్, డ్రైనేజీ సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు. స్థానిక యువ తకు ప్రత్యేక ఉద్యోగ అవకాశా లు ఇవ్వాలని,ఫారెస్ట్, హెల్త్, పోలీస్, రెవెన్యూ శాఖల్లో ప్ర త్యేక నియామకాలు చేపట్టా లని, స్కిల్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, గిరిజన హక్కులు %-%1/70 చట్టం కఠి నంగా అమలు చేయాలని, అ టవీ హక్కుల పట్టాలు ఇవ్వాల ని, ఆశ్రమ పాఠశాలలకు హాస్ట ల్ సదుపాయాలు మెరుగు పర చాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో నె ట్ వర్క్ టవర్లు ఏర్పాటు చే యాలని, ఏజెన్సీ యువత హ క్కుల కోసం కొనసాగుతున్న ఈ పోరాటాన్ని ప్రభుత్వం గౌర వించి, నాలుగో తేదీన జరిగే ప ర్యటనలో తమ కమిటీ ప్రతిని ధులతో అధికారికంగా చర్చిం చి, పరిష్కారం చూపాలని, ఏ జెన్సీ డీఎస్సీ సాధన కమిటీ కోరుకుంటోంది.

## సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికల నియమవళి వల్ల సోమవారం కలెక్టర్ ప్రజావాణి రద్దు

**ఖానాపూర్ నవంబర్ 29( ప్రజా జ్యోతి ) :** స్థానిక సర్పంచ్ వార్డు సభ్యుల గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిఅమలులో ఉన్న నేపథ్యంలో, వచ్చే సోమవారం కలెక్టరేట్‌లో జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఖానాపూర్, నిర్మల్,ముధోల్ నియోజకవర్గ లకు సంబంధించిన ప్రజలు గమనించాలని కోరారు ఎన్నికల నియమావళి కొనసాగుతున్నంత వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదని, కోడ్ ముగిసిన వెంటనే ప్రజావాణిని తిరిగి యథావిధిగా ప్రారంభిస్తామని కలెక్టర్ అభిలాష అభి నవ్ తెలిపారు.



# "పోలీసు అక్క" కార్యక్రమానికి విశేష స్పందన

- బాలికలకు మహిళలకు అండ గా, రక్షణగా, తోబుట్టువుగా పోలీసు అక్క
- ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశా ల కళాశాల లో అవగాహన కా ర్యక్రమాల నిర్వహణ
- పాఠశాలల్లో, బస్టాప్ లలో, బ యట, ఈవిటీజింగ్, ర్యాగింగ్, బాలికలకు అసౌకర్యం కలగ కుండా చర్యలు
- సోషల్ మీడియా వేధింపులపై ప్రత్యేక శ్రద్ధ
- జిల్లాలో 20 రోజుల వ్యవధిలో 5330 విద్యార్థులకు అవగాహన, 173 పాఠశాలలు, 31 గ్రా మాలు సందర్శన,18 పెట్టీ కేసు ల నమోదు
- బాలికలు పోలీసు అక్కలను కుటుంబ సభ్యులుగా, తో బు ట్టువులుగా భావించే స్థాయికి ఎదగాలి
- ప్రతి విషయాన్ని తెలుసుకొని వేధింపులకు తెర వేయాలని ఆదేశాలు : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్







**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 29, (ప్రజా జ్యోతి):** జిల్లాలో పోలీసు అక్కలు మ హిళలకు, బాలికలకు తో బు ట్టువులుగా మారి వారి సమ స్యలకు పరిష్కారం చూపించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల వద్ద నుండి విశేష స్పందన లభిస్తుందని, విద్యార్థుల స్వయంగా పో లీసు అక్కలకు తమ సమస్యలను తెలియజేయడం వల్ల వా రికి తగ్గ పరిష్కారాన్ని చూపిం చడం జరుగుతుందని జిల్లా ఎ స్పీ తెలిపారు. శనివారం స్థాని క పోలీస్ ముఖ్య కార్యాలయం నందు జిల్లాలోని విధులు నిర్వ ర్తిస్తున్న 19 పోలీసు అక్క సిబ్బందిచే, షీ టీం బృందంచే జి ల్లా ఎస్పీ ప్రత్యేక సమీక్ష సమా వేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ జిల్లాలోని ప్రతి ప్రభు త్వ ప్రైవేటు పాఠశాల, కళాశా లను సందర్శించి పోలీసు అక్క కార్యక్రమాన్ని నిర్వహించి బాలి కలకు అండగా, ధైర్యంగా నిల వాలని, వారి కుటుంబ సభ్య లుగా తయారవ్వాలని సూచిం చారు. బాలికలకు పాఠశాలల్లో ఇంటిలో, దారి మధ్యలో ఎలాం టి సమస్యలున్నా పోలీసుల దృష్టికి తీసుకువచ్చి దానిని ప రిష్కరించే దిశగా చర్యలను తీసుకునే విధంగా కృషి చేయాల న్నారు. ఎలాంటి వేధింపులైన, చిన్న సమస్యలైనా విద్యార్థులు మీ దృష్టికి తీసుకు వచ్చే విధం గా ప్రతి ఒక్కరు వారితో మమే కం అవ్వాలని సూచించారు. పోలీసు అక్క కార్యక్రమం ప్రారంభమై 25 రోజులు కాగా జి ల్లా వ్యాప్తంగా పోలీసు అక్కకై ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడి ఉన్న 19 మంది మహిళా పోలీ సు సిబ్బంది ద్వారా 173 పాఠ శాలలను సందర్శించడం జరి గిందని వీటి ద్వారా దాదాపు 5330 విద్యార్థినిలకు పోలీసు అక్క ద్వారా భరోసాను కల్పిం చడం జరిగిందని తెలిపారు. ఈ 25 రోజులలో జిల్లావ్యాప్తం గా 31 గ్రామాలను అదనంగా సందర్శించి మహిళలతో షీ టీం సహకారంతో సంప్రదించ డం జరిగిందని తెలిపారు. పోలీసు అక్క ద్వారా దాదాపు 27 కౌన్సిలింగ్ కార్యక్రమాలు, 18 ఈ పెట్టి కేసులను నమోదు చే సి ఆకతాయిల ఆగడాలను అ డ్డుకోవడం జరిగిందని తెలిపా రు. ఇకముందు మహిళల వే ధింపులు జరగకుండా పోలీసు అక్క షీ టీం బృందాలు జిల్లా లో అందుబాటులో ఉంటాయని, ఆదిలాబాద్ షీ టీం బృందా న్ని సంప్రదించడానికి 871265 9953 నంబర్ ను సంప్రదించా లని తెలిపారు. విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాక్ టచ్, ఫోక్సు, సోషల్ మీడియా క్రైమ్స్ లపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అ దనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీ ఎస్, ఆదిలాబాద్ ఉమెన్ పోలీ స్ స్టేషన్ సిఐ ప్రేమ్ కుమార్, సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.

# వాంకిడి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పేంటు నామినేషన్ దాఖలు



**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 28 ప్రజా జ్యోతి:** వాంకిడి మండల కేంద్రంలో రాజకీయ చైతన్యానికి నాంది పలుకుతూ, కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా సెల్వెట్కార్ పేంటు గురువారం ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ వర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై శోభాయమానంగా మార్చారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ, టౌన్ అధ్యక్షులు అనిల్, హంసరాజ్ తదితర నాయకులు పేంటుకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. పేంటు మాట్లాడుతూగ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తన రాజకీయ ప్రయాణానికి ధ్యేయమని తెలిపారు. శుద్ధి తాగునీరు, అంతర్గత రహదారుల అభివృద్ధి, విద్యుత్ సరఫరా బలోపేతం, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల వంటి ప్రాథమిక అవసరాల తీర్చడంలో ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతానని నొక్కి చెప్పారు. ప్రజల్లో ఇప్పటికీ కొనసాగుతున్న తన సేవా కార్యక్రమాలే మద్దతును పెంపొందిస్తున్నాయని, గ్రామ అభ్యున్నతి కోసం మరింత శక్తివంతంగా పనిచేసే అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజలు విశ్వసిస్తే సర్పంచ్‌గా గెలిచి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చేందుకు కృషి చేస్తానని పేంటు హామీ ఇచ్చారు. నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో పాటు యువజన నాయకులు, అనేక మంది కార్యకర్తలు పాల్గొని తన అభ్యర్థిత్వానికి ఐక్య మద్దతు తెలుపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.



## రాష్ట్ర మంత్రులను కలసిన ఎం.పీ గోడం నగేష్


**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 29, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ పార్లిమెంట్ సభ్యులు గోడం నగేష్ శనివారం హై దరాబాద్ లో రాష్ట్ర రోడ్లు భవ నాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాస్ ని కలిశారు. ఈ సందర్భం గా ఎంపీ జిల్లాలోని పెండింగ్ రోడ్డు పనులు పూర్తి చేయాల ని, కేంద్ర ప్రభుత్వానికి సంబం ధించిన పెండింగ్ పనుల ప్రతి పాదనలను వెంటనే పంపాలని కోరారు. వారితో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి గంగాధర్ రావు,మాజీ రైల్వే బోర్డు మెంబ ర్ జీ.వీ. రమణ తదితరులు పాల్గొన్నారు.

# నేరడిగొండలో బిఆర్ఎస్ కు భారీ షాక్


**కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగ మ ల్యాల్ తాజా మాజీ సర్పంచ్, గ్రామ పటేళ్లు, గ్రామస్తులు**

**అభివృద్ధిని చూసి కాంగ్రెస్ లో చేరుతున్నాం**

**నాగమల్యాల్ గ్రామస్తులు, గ్రా మ పటేళ్లు, తాజా మాజీ స ర్పంచ్**



**నేరడిగొండ, నవంబర్ 29, (ప్రజా జ్యోతి):** నేరడి గొండ మండలంలోని నాగమల్యాల్ గ్రామస్తులు , కాంగ్రె స్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇం చార్జి ఆదే గజేందర్ ఆధ్వర్యం లో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చూసి కాంగ్రెస్ లో చేరుతున్నాం అని తెలిపారు. కాంగ్రెస్ తోనే అభి వృద్ధి సాధ్యం అని అధికార పా ర్టీతో కలిసి మా ఊరును అభి వృద్ధి పథంలో నడి పించుకుం టాంఅని అన్నారు. ఈ సంద ర్భంగా ఆదే గజేందర్ మాట్లా డుతూ గత 10 సం నుండి ఎ క్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని , గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంద న్నారు. నాగ మల్యాల్ గ్రామా న్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం అని ఆయన తె లిపారు.ఈ కార్యక్రమంలో తా జామాజీ సర్పంచ్ లు భీము డు, నారాయణ, గ్రామ పటేళ్లు గంగారాం, తోట గంగాధర్, గం గారాం, యువ నాయకులు మ హేందర్, మండల అధ్యక్షులు ఆదే వసంతరావు రావు, కుం టాల మాజీ సర్పంచ్ అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, బానోత్ వసంత్, జాదవ్ కపిల్ దేవ్,ఆదే రమేష్, వ సంతరా వు, ఎండి సద్దాం, మౌలానా, గజ్జల అశోక్, గట్టు అశోక్, సం తోష్, దేవేందర్, లక్ష్మణ్, నా యకులు గ్రామస్తులు, మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి





**అదనపు కలెక్టర్ శ్యామల దేవి**

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 29, (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. శనివారం సంజయ్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశా ల రిజర్వ్ పోలీస్ లైన్ లో పౌర హక్కుల రోజు సందర్భంగా ఏ ర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగు డా.బి.ఆర్ అంబెడ్కర్ చిత్రప టానికి అదనపు కలెక్టర్, అధి కారులు పూలమాలలు వేశా రు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు రాజ్యాంగం గురించి అవ గాహన కలిగి ఉండాలని, ఈ నెల 26న ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకు న్నామని అన్నారు. అన్ని వర్గాల వారికీ రాజ్యాంగం ద్వారానే హక్కు రావడం జరిగిందన్నా రు. చదువుతో గౌరవం లభి స్తుందని, ప్రతి ఒక్కరు మంచి గా చదువుకోవాలని అన్నారు. విద్యార్థి దశనుండే మంచి అల వాట్లు అరవర్చుకోవాలని, ఆడ పిల్లలకు పరిమితులు విధించ కుండా తల్లిదండ్రులు పిల్లల ప ట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. సమాజంలో మద్యం, మత్తు ప దార్థాలకు అలవాటు పడి చెడి పోతున్నారని, జిల్లా యంత్రాం గం ద్వారా అవగాహన కార్యక్ర మాలు నిర్వ హిస్తున్నదని అ న్నారు. అందరు చట్టాన్ని గౌర వించాలని, సేవాభావం కలిగి ఉండాలని, మనం చేసిన మం చి పనులతో సమాజంలో చిర స్థాయిగా నిలవాలన్నారు. ఎ స్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వి ద్యార్థులకు విదేశీ విద్య నిధి క్రింద ప్రభుత్వం 20 లక్షల రూ పాయలు అందించడం జరుగు తున్నదని ఈ సందర్బంగా ఆ మె పేర్కొన్నారు .ఈ కార్యక్ర మాలో జిల్లా ఎస్సీ సంక్షేమ అ ధికారి సునీత, ఎస్సీ కార్పొరేష న్ ఈడి మనోహర్, అర్బన్ త హసీల్దార్ శ్రీనివాస్, ఇతర అధి కారులు, ఉపాధ్యాయులు, వి ద్యార్థులు, సామజిక కార్యకర్త లు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జరిగే నామినేషన్ల ప్రక్రియకు విస్తృత ప్రచారం



**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 29, (ప్రజా జ్యోతి):** నేటి నామినేషన్ ప్రక్రియకు టాంటాం నిర్వహించి విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా క లెక్టర్ రాజర్షి అధికారులు ఆదే శించారు. శనివారం సాయం త్రం కలెక్టర్ క్యాంపు కార్యాల యం నుండి సంబంధిత అధి కారులతో ఆయన వీడియో కా న్ఫరెన్స్ నిర్వహించి పలు సూ చనలు జారీ చేశారు. ఈ సం దర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపటి నుండి రెండో విడత పం చాయితీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానున్న నేప థ్యంలో రిటర్నింగ్ అధికారులు ఫారం నంబర్ -1 నుండి 10 వ రకు ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.నేటి నామినేషన్ ప్రక్రియకు గ్రామా ల్లో టాంటాం తో విస్తృత ప్రచా రం నిర్వహించి, ప్రజల నుండి ఎక్కువ నామినేషన్లు వచ్చే వి ధంగా అవగాహన కల్పించాల న్నారు. చివరి రోజు ఎక్కువ నామినేషన్లు దాఖలు అవుతు న్నందున, మొదటి రోజు నుం డే నామినేషన్లు వచ్చేలా చూ డాలన్నారు. ఏకగ్రీవాలను ప్రో త్సహించొద్దని, భవిష్యత్తులో సమస్యలు రాకుండా చూడా ల్సిన బాధ్యత ప్రత్యేక అధికా రులు, ఎంపీడీవోలు, తహసీ ల్దార్లు పై ఉందని, సమన్వయం తో ప్రజలకు అవగాహన కల్పిం చి స్థానిక సంస్థల ఎన్నికల్లో అ త్యధిక నామినేషన్లు వచ్చే వి ధంగా చూడాలన్నారు. స్టేజ్-1 రిటర్నింగ్ అధికారులు నా మి నేషన్ ఫారంలో ప్రతి కాలం నింపేవిధంగా, అభ్యర్థి వ్యక్తి గత ధ్రువీకరణ పత్రం అభ్యర్థి సంతకంతో పాటు ప్రతిపాద కుల సంతకం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అభ్యర్థు లకు ఏమైనా సందేహాలు ఉం టే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేయాలని అన్నారు. ఈ వీడి యో కాన్ఫరెన్స్ లో స్థానిక సం స్థల అదనపు కలెక్టర్ రాజేశ్వ ర్, జిల్లా పంచాయితీ అధికారి రమేష్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మ ణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అధ్యయనం పరిశీలన కు అపారమైన అవకాశాలు



**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 29, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో అధ్యా యనం, పరిశీలనకు అపారమై న అవకాశాలు ఉన్నాయని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆల్ ఇండియా సి విల్ సర్వీసెస్ శిక్షణలో భాగం గా జిల్లా పర్యటన పూర్తి చేసు కున్న ఐఆర్ఎస్, ఐఎస్ఎస్, ఐ ఆర్ ఎంఎస్, ఐపీ ఓఎస్, ఐడి ఎ ఏస్, ఐఇఎస్ అధికారుల బృందానికి నిర్వహించిన వీ డ్కోలు కార్యక్రమంలో జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ, అ భివృద్ధి పథకాల అమలు సమ ర్థవంతంగా జరుగుతున్నాయ ని తెలిపారు. శిక్షణలో భాగం గా నిర్వహించిన పర్యటనలో విద్య, వైద్యం, గ్రామీణాభివృ ద్ధి, మునిసిపల్, పంచాయతీ రాజ్ సహా ప్రతి శాఖకు సంబం ధించిన అంశాలను అధ్యాయ నం చేయడం భవిష్యత్ ప్రణా ళికలు, పరిపాలనా నిర్ణయాల్లో మేలైన అవగాహనను కల్పి స్తుందని పేర్కొన్నారు. శిక్షణలో పాల్గొన్న అధి కారులందరికీ 'ఆ ల్ ది బెస్ట్' తెలిపారు. అంతకు ముందు శిక్షణలో పాల్గొన్న అ ధికారులు మాట్లాడుతూ, పర్య టనలో అధ్యాయనం చేసిన అంశాలను, జిల్లాలోని వివిధ రంగాల పనితీరును ఆసక్తిగా గమనించామని తెలిపారు. జి ల్లా యంత్రాంగం అందించిన స హకారానికి కృతజ్ఞతలు తెలి పారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజే శ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చా బ్రా, కోఆర్డినేటర్ స్వామి, సం బంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మోటార్ సైకిల్ పై నాటుసారాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**ఖానాపూర్ నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** మండలంలోని సత్తేనపల్లి గ్రామాన్ని చెందిన బిలవత్ మంగ్యా అనే వ్యక్తి మోటార్ సైకిల్ పై సత్తేనపల్లి నుంచి నాగపూర్ గ్రామానికి 15 లీటర్ల నాటుసారాయి తరలిస్తుండగా పట్టుకున్నట్లు నిర్మల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రంగస్వామి తెలిపినారు. బిలవత్ మంగ్యా పై కేసు నమోదు చేసి బైక్ 15 లీటర్లు నాటుసారాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నాటుసారాయి తయారీ చేసిన, అమ్మిన, రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టుకున్నవారిలో నిర్మల్ ఎక్సజ్ ఎస్ ఐ వసంత్ రావు, అభిషేకర్ సిబ్బంది సాయి, రాజేందర్ వెంకటేష్, రషీద్ తదితరులు.పాల్గొన్నారు

## గాదిగూడ మండలం రాంపూర్ గ్రామ సర్పంచ్‌గా హేర కుంర జంగు ఏకగ్రీవ ఎన్నిక

**గ్రామస్తులను కలుసుకుని శు భాకాంక్షలు తెలిపిన ఆత్రం సు గుణక్క**



**గాదిగూడ, నవంబర్ 29, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం రాంపూర్ గ్రామ పం చాయతీ సర్పంచ్‌గా హేర కుం ర జంగు ను గ్రామస్థులు ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. నామి నేషన్ దాఖలు కార్యక్రమం నుండి ఏకగ్రీవ ప్రకటన వరకు మొత్తం ప్రక్రియలో కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమి టీ అధ్యక్షురాలు ఆత్రం సుగు ణక్క పాల్గొన్నారు. సుగుణక్క గ్రామస్తులను కలుసుకుని శు భాకాంక్షలు తెలియజేశారు. గ్రా మ ఐక్యతకు ప్రతీకగా ఏకగ్రీవ ఎన్నిక నిలిచిందని ఆమె అభి నందించారు. సర్పంచ్ లక్ష్మణ్ తో పాటు 8 మంది వార్డు స భ్యులు కూడా ఏకగ్రీవంగా ఎ న్నిక కావడం హర్షనీయమని పేర్కొన్నారు.ఏకగ్రీవంగా ఎన్నికై న గ్రామ పంచాయతీలకు ప్ర భుత్వం అందించే ప్రోత్సాహకా లు త్వరితగతిన అందేలా చ ర్యలు తీసుకుంటానని సుగు ణక్క తెలిపారు. గ్రామ అభివృ ద్ధి కార్యక్రమాలు వేగంగా అమ లు చేయటానికి కృషి చేస్తానని తెలిపారు. అంతక ముందు స ర్పంచ్ ఎన్నికల సన్నద్ధత పై మండల నాయకులు, కార్యక ర్తలతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అ ధ్యక్షుడు పరుశురామ్, ఇంద్ర వెల్లి మార్కెట్ వైస్ చైర్మన్ సో యం మారుతి, పలువురు మం డల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# 4 మండలాల్లో 3 రోజులుగా భారీ నామినేషన్లు

**ఖానాపూర్ నవంబర్ 29( ప్రజాజ్యోతి ) :** ఖానాపూర్ నియోజకవర్గం లోని మొదటి విడత జరగనున్న సర్పంచ్ వార్డ్ మెంబర్ల 4 మండలాల్లో 3 రోజులుగా భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి ఈనెల 27 నుండి 29 వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగగా ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ మండలాల్లో శనివారం 5 గంటల వరకు దాఖలు చేయాల్సిన నామినేషన్లో భారీగా అభ్యర్థులు సర్పంచ్ వార్డు సభ్యులకు నామినేషన్ పత్రాలు తీసుకురాగా నియమిత సమయం5 గంటల వరకు చేరిన అభ్యర్థులకు టోకెన్ సిస్టంలో ఆయా మండలాల్లోని గ్రామాల్లో నామినేషన్ ప్రక్రియ రాత్రి 7 గంటల వరకు పూర్తి కావడంతో అభ్యర్థుల వివరాల అంకెలను సేకరించి పలానా మండలంలో ఇన్ని గ్రామపంచాయతీ సర్పంచులకు వార్డు మెంబర్లకు సంఖ్యను ఆన్లైన్ లో పూర్తిచేసి సేకరించడంలో ఆలస్యం జరిగిందని సంబంధిత మండల స్థాయి అధికారులు రిటర్నింగ్ అధికారులు అసిస్టెంట్ అధికారులు తెలిపారుద

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో సోమవారం ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 29, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా పరిధిలో గ్రా మ పంచాయతీ ఎన్నికల ప్రవ ర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లో ఉన్న నేపథ్యంలో, వ చ్చే సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివా రం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నో టిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రవర్తనా నియమావళి అమ లులోకి వచ్చింది. ఎన్నికల కో డ్ అమల్లో ఉన్నంత వరకు ప్ర జావాణి కార్యక్రమం చేపట్ట బ డదని, కోడ్ ముగిసిన వెంటనే ప్రజావాణి ని తిరిగి యథావిధి గా పునః ప్రారంభిస్తామని కలెక్ట ర్ తెలిపారు. ప్రజలు ఈ విష యాన్ని గమనించాలని కోరా రు.

# జిల్లా కలెక్టర్‌ను సన్మానించిన దళిత సంఘాల నాయకులు



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 29, (ప్రజా జ్యోతి):** ఇటీవల రాష్ట్ర పతి చేతుల మీదుగా జల సంకల్ప అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను శనివారం జిల్లా దళిత సంఘాల నాయ కులు శాలువాతో సత్కరించి అశోక దమ్మ చక్రం, రాజ్యాంగ పుస్త కాన్ని అందజేశారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవా లని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమం డీవీఎంసీ ఎస్సీ, ఎస్టీ వి జిలెన్స్ మాని టరింగ్ కమిటీ స భ్యులు బాల శంకర్ కృష్ణ, మా దిగ జేఏసీ కమిటీ జిల్లా అధ్య క్షుడు మల్యాల మనోజ్, జిల్లా కార్యదర్శి నక్క రాందాస్, బౌద్ధ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు ర త్నజాడే ప్రజ్ఞాకుమార్, బాబు జగ్జీవన్‌రాం జిల్లా అధ్యక్షులు మల్యాల స్వామి, ఆదిమ గిరి జన కొలాం సేవా సంఘం రా ష్ట్ర అధ్యక్షుడు కొడప సొనేరా వ్, దళిత సంఘాల నాయకు లు రాజు, మహేందర్, తదిత రులు ఉన్నారు.

# సమిష్టి కృషితో బాధితులకు సత్వర న్యాయం అందించాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు**




**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 29, (ప్రజా జ్యోతి):** న్యాయ, పోలీస్, ఆబ్కారీ, జై లు శాఖల అధికారులు సమిష్టి కృషితో బాధితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే. ప్రభా కర్ రావు అన్నారు. శనివారం జిల్లా కోర్టు కాంప్లెక్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన న్యాయ అధికారుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లా డుతూ, అధికారులు సమిష్టి కృషితో బాధితులకు సత్వర న్యాయం అందించాలని అన్నా రు. ముఖ్యంగా దీర్ఘకాలికంగా పెండింగ్ కేసులను, ఫోక్సో, గం జాయి వంటి కేసులను ప్రాధా న్యత క్రమంలో పరిష్కరించా లన్నారు. జిల్లా కోర్టు లోని వి విధ విభాగాల్లో అక్టోబర్ మా సాంతానికి 7310 కేసులు పెం డింగ్ లో ఉన్నాయని, 98 కేసు లు దీర్ఘాకాలికంగా పెండింగ్ ఉ న్నాయని తెలిపారు. జిల్లా కలె క్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, 18 భూ సేకరణ కేసుల 66 ల క్షల రూపాయలకు సంబంధించిన వివరాలను సీసీఎల్ఏ నుండి ఇరిగేషన్, ఆర్థిక శాఖకు పంపించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఏజెన్సీ ఏరియాలో సివిల్ సూ ట్స్ కేసులను శనివారం విచా రణ జరపడం జరుగుతుందని, పాత ఏజెన్సీ కేసులను ఆర్డీవో, సబ్ కలెక్టర్ పరిధిలో విచారణ కు పంపడం జరుగుతుందని, ఇది ఒక ఆదిలాబాద్ జిల్లాకి పరిమితం ఉందన్నారు. జైలు, ఆబ్కారీ, డ్రగ్ లకు సంబంధిం చి లోక్ అదాలత్ పెండింగ్ కె సులను పర్యవేక్షిస్తూ, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాం గం ద్వారా సహకారం అందిస్తా మని తెలిపారు. అనంతరం జల్ సంచాయి జన్ బాగిదరి విభాగంలో రాష్ట్రపతి చేతు ల మీదుగా అవార్డు అందుకున్నం దుకుగాను జిల్లా ప్రధాన న్యా యమూర్తి, న్యాయమూర్తులు, ఎస్పీ, అధికారులు కలెక్టర్ ను సన్మానించారు. ఈ సమావేశం లో న్యాయమూర్తులు వివేక్ కు మార్, లక్ష్మి కుమారి, సి ఏం రా జ్యలక్ష్మి, డి.హుస్సేన్, మౌనిక, పోలీస్, జైలు, అబ్కారీ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్ ఉద్యోగులను ఘనగా సన్మానించిన బిసి సంఘం నాయకులు




**మంచిర్యాల ,29,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి బీసీ సంఘం నాయకత్వన శనివారం రిటైర్ అయిన ఎస్సార్పిత్రీ గని ఉద్యోగులు కుదిరి శ్రీనివాస్, కొండ రాములు, తోట మొగిలి, బండపాట రాజిరెడ్డి, చల్లబాపు దంపతులను ఘనంగా సన్మానించారు. ఫిట్ కార్యదర్శి ,బీసీ అసోసియేషన కారుకూరి మనోజ్ అధ్యక్షత న నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా బీసీ సంఘం స్టేట్ కోఆర్డినేటర్, మున్కె సమ్మయ్య బీసీ సంఘం చీఫ్ అడ్వైజర్లు,మధుసూదన్, అసిస్టెంట్ మేనేజర్, నిమ్మతి రమేష్ అండర్ మేనేజర్, సాదుల భాస్కర్, సాయిల శ్రీనివాస్, లక్కర్సు రాజయ్యలు పాల్గొని రిటైర్ అయిన ఉద్యోగులు ఆయురారోగ్యాలతో జీవితాన్ని చివరి వరకు ఆస్వాదించాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు ఆడపు సురేష్, ఈర్ల పోశం,రణదీప్, కుట్రంగి శ్రీనివాస్, అంజయ్య,చాట్ల తిరుపతి, గోళ్ల తిరుపతి, చంద్రశేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం అందచేత

**జన్నారం,నవంబర్29(ప్రజాజ్యోతి):** జన్నారం డివిజన్లోని ఇంధనపెల్లి రేంజ్ లోని మూడు రోజుల క్రితం గ్రామంలోని మామిడి తోటలో పులి ఆవును చంపిన విషయం తెలిసిందే. అట్టి ఆవు యజమాని అయిన కూచాడి సత్యం రావు కి ఇందన పెల్లి రేంజ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ శనివారం రోజున అటవీశాఖ కార్యాలయంలో 25 వేల రూపాయలు నష్టపరిహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధనపెల్లి రేంజ్ లో పులి సంచరిస్తుందని కావున గ్రామస్తులు ఒంటరిగా బయటకి వెళ్ళకూడదని, భయభ్రాంతులకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, అడవిలోకి ఎవరు వెళ్లకూడదని సూచించారు. వేట కోసం కరెంటు వైర్లు, ఉచ్చులు, ఉర్లు పెడితే చట్టరీత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .పులి యొక్క సమాచారాన్ని ఎవరికైనా తెలిసినట్లయితే జన్నారం ఎఫ్.డి.ఓ రామ్మోహన్ మరియు అటవీశాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారులు పాల్గొన్నారు



# మంచిర్యాల జిల్లాలోని దివ్యాంగులకు డిసెంబరు 1 నుంచి సదరం వైద్య శిబిరాలు

**మంచిర్యాల ,29,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లాలోని దివ్యాంగులకు డిసెంబరు 1 నుంచి 20 వరకు సదరం వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి ఒక ప్రకటన లో తెలిపారు. మంచిర్యాల జిల్లా పాలనాధికారి ఆదేశాల ప్రకారము వైద్య శిబిరాలను డిసెంబర్ నెలలో నిర్వహించబడతాయని దివ్యాంగత్వాలకు తేదీల వారీగా సదరం వైద్య శిబిరాల వివరాలను వివరించారు. డిసెంబర్ 1న 50 మందికి శారీర వికలాంగులు( ఆర్తో ), 2 న చికెల్ సెల్ 50 మందికి, 3, 4 తేదీల్లో మూగ చెవుడు ఉన్న వారికీ రోజు 60 మందికి, 5 న చికెన్ సేల్ 50 మందికి, 6 న శారీరక వికలాంగులు( ఆర్తో) 60 మందికి, 8 న కంటిచూపులో 60 మందికి, 9 న సికిల్ సెల్ 50 మందికి, 11 న కంటి చూపులో 60 మందికి, 12న శారీరక వికలాంగులు ( ఆర్తో ) 60 మందికి, 15 న కంటి చూపులో 60 మందికి. 16న మానసిక వికలాంగులులో ఎంఐ ఫ్రెష్ 30 మందికి, ఐడి ఫ్రెష్ 10 మందికి,18 న మానసిక వికలాంగులు లో ఎంఐ ఫ్రెష్ 30 మందికి, ఐడి ఫ్రెష్ 6 గురికి, 20 న కంటి చూపులో 60 మంది చొప్పున మంచిర్యాలలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. తెలిపిన ఈ తేదీల ప్రకారం క్యాంపుకు హాజరయ్యే సంబంధిత అభ్యర్థి చరవాణికే సమాచారము లేదా ఫోన్ చేయడం జరుగుతుందని గతంలో మీ-సేవ కేంద్రాలలో సదరం పోర్టల్ లో నవంబర్ 28 వరకు కొత్తగా నమోదు చేసుకున్న శారీరక వికలాంగులు( ఆర్తో ), సికిల్ సెల్, మూగచెవుడు, కంటిచూపు, మానసిక వికలాంగులైన అభ్యర్థులు సంబంధిత పత్రాలతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మంచిర్యాలలో హాజరు కావాలని కోరారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సంబంధిత అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు.

# శ్రీ శ్రీనివాస మారేజ్ బ్యూరో జిల్లా కార్యాలయం ప్రారంభం

**రామకృష్ణాపూర్, నవంబర్ 29( ప్రజాజ్యోతి):** శ్రీ శ్రీనివాస మారేజ్ బ్యూరో జిల్లా నూతన కార్యాలయం మేడారం సమీపంలో సోమవారం ఘనంగా ప్రారంభమైంది. మారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గడమల శ్రీనివాస్ రిబ్బన్ కత్తిరించి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గడమల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రస్తుత సామాజిక పరిస్థితుల్లో మధ్యతరగతి ప్రజలకు అనుకూలంగా సేవలు అందించాలన్న సంకల్పంతో ఈ బ్యూరోను విస్తరించామని చెప్పారు. వేగంగా మారుతున్న ఉద్యోగ, వాణిజ్య వ్యవస్థల కారణంగా కుటుంబ సభ్యులు విడివిడిగా నివసించడం, బంధాలు క్షీణించడం వలనే తగిన వధూవరులను ఎంపిక చేయడం మరింత క్లిష్టమైన పరిస్థితిగా మారిందని ఆయన




అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో యువతీ యువకులు ఒకరినొకరు సులభంగా తెలుసుకునే వేదికగా, నమ్మకమైన సంబంధాలను ఏర్పరుచుకునే అవకాశాన్ని కల్పించడమే శ్రీ శ్రీనివాస మారేజ్ బ్యూరో స్థాపన ఉద్దేశం అని వివరించారు. కార్యక్రమంలో మారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బత్తుల కుమారస్వామి, సంఘ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల సమాధుల కోసం 2 ఎకరాల స్థలం కేటాయింపు



**రామకృష్ణాపూర్, నవంబర్ 29( ప్రజాజ్యోతి):** క్రైస్తవ సమాజానికి అవసరమైన సమాధుల స్థల కేటాయింపుపై ఆర్కెపి పాస్టర్ ఫెలోషిప్ ప్రతినిధుల విజ్ఞప్తికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, చెన్నూరు శాసనసభ సభ్యులు గడ్డం వివేక వెంకటస్వామి స్పందించారు. పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు టి. ప్రభుదాసు ఆధ్వర్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామిని కలసి సమాధుల స్థలం, కమ్యూనిటీ హాల్ కోసం వినతి పత్రం అందజేయగా, మంత్రి వెంటనే జిల్లా కలెక్టర్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్‌తో సంప్రదించి చర్యలు ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డంప్‌యార్డ్ పక్కన కొద్దిదూరంలో ఉన్న రెండు ఎకరాల సింగరేణి భూమిని క్రైస్తవుల సమాధుల కోసం కేటాయించినట్లు మున్సిపాలిటీ కమిషనర్ గద్దె రాజు తెలిపారు. ఈ స్థలాన్ని సింగరేణి సంస్థ మున్సిపాలిటీకే అధికారికంగా సరెండర్ చేసినట్లు పేర్కొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ, సమాధుల స్థలానికి హద్దురాళ్లు ఏర్పాటు చేసి, కంచె నిర్మాణం చేపడతామని లైటింగ్, నీటి సౌకర్యాలు కూడా సమకూరుస్తామని అన్నారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమల్లో ఉండడంతో పనులు క్రమంగా ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్కెపి పాస్టర్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ బీమా సామ్యూల్, సెక్రటరీ టి. జాషువా, ట్రెజరర్ రవి రఘుయెల్ మంత్రి వివేక్ వెంకటస్వామి, మున్సిపాలిటీ కమిషనర్ గద్దె రాజుకు ధన్యవాదాలు తెలిపారు. క్రైస్తవ సమాజం అవసరాలను గుర్తించి సమాధుల స్థలం కేటాయించడం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.



# విద్యార్థులందరూ సంబంధాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

**మంచిర్యాల ,29,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** విద్యార్థులందరూ సంబంధాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అలాగే పిల్లలు మెరుగైన జీవితం కోసం వారి గ్రాండ్ పేరెంట్స్ తో జీవితాన్ని గడపాలని ప్రిన్సిపాల్ అయూబ్ విద్యార్థినీ ,విద్యార్థులకు ఉపదేశం చేశారు . సామాజిక వారోత్సవాల కింద శ్రీ చైతన్య పాఠశాల మంచిర్యాల లక్ష్మీనగర్ బ్రాంచ్‌లో శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. దాదాపు 50 మంది గ్రాండ్ పెరెంట్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పాఠశాల యాజమాన్యం నిర్వహించిన ఆటలలో పాల్గొన్నారు. ఇందులో పాల్గొన్న గ్రాండ్ పెరెంట్లు నేటి సమాజంలో అమ్మమ్మ, తాతల ప్రాముఖ్యతను వారి మాటల్లో చెప్పుకుంటూ మురిసిపోయారు. ఆటలలో పాల్గొన్నవారికి ప్రిన్సిపాల్ అయూబ్, ఇంచార్జ్ అనగమత విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు.

# అభివృద్ధి చూసే పార్టీలో చేరికలు. ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**మాజీ జడ్పీటీసీ,మాజీ సర్పంచు లు పార్టీలో చేరిక**

**జన్నారం,నవంబర్29(ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి చేపట్టిన సంక్షేమ పథకాలు చూసే టీఆర్ఎస్ బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్.ఆర్.ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో బి.ఆర్.ఎస్ కు చెందిన మండల మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్ర శేఖర్,పొనకల్ మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్,కలమడుగు మాజీ సర్పంచ్ బీజేపీ నాయకుడు బొంతల మల్లేష్ తో పాటు ఇతరులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ రానున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్తలు సైనికుడిలా పని చేయాలని ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి , ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకి కృషి చేయాలని అన్నారు. జన్నారం మండల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ సయ్యద్ ఫసి ఉల్లా, ప్యాక్స్ చైర్మన్ అల్లం రవి, సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, ఏనుగు సుభాష్ రెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రియాజోద్దీన్, ఇందయ్య, దుమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు



# బుపెల్లి బానయ్య సేవలు అపూర్వం

**మంచిర్యాల ,29,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్య సంతాప సభ ను శనివారం దమ్మాయి గూడ నాగారం మున్సిపాలిటీ లో నిర్వహించారు . ఇందులో పలువురు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించించారు. ఈ సంతాప సభను ఉద్దేశించి సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ దివంగత బానయ్య సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు, సీనియర్ సిటీజన్ లకు ఎన్నో సేవలు చేశారని, భౌతికంగా ఆయన లేకున్నను ఆయన సేవలు సమాజం గుర్తించుకుంటుదన్నారు .సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పెన్షన్, మెడికల్ సర్వీసుల కొరకు ఉద్యమించి, మార్గదర్శులుగా ఉన్నారు.బానయ్య మరణం సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు తీరని లోటని తెలిపారు. ఈ సంతాప సభలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్




అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు, ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్,జి.వి.రాజి రెడ్డి, టి.ఉమాకర్, ఎం.విజయ్ బాబు,ఎస్.నర్సింగ్ రావు, జయంత్ కుమార్ ,రాజనర్సు, ఎస్.లక్ష్మి నారాయణ,చుక్కల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**చింతలమానేపల్లి: నవంబర్29.(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం బారేగూడ గ్రామపంచాయతీ,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ దండే విట్టల్ బలపరిచినఅభ్యర్థి రేణికుట్ల రేఖా ను పూర్తిస్థాయి మద్దతుతో స్థానికురాలు,స్థానిక సమస్యల పట్ల చక్కటి అవగాహన కలిగిన వ్యక్తు రాలు, స్థానిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా, సర్పంచ్ అభ్యర్థిగా ప్రజల, అభిమానుల ఆనంద సంబరాల మధ్య నవంబర్ 30న నామినేషన్ దాఖలు చేయనున్నారు, ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగనున్నఅభ్యర్థి తనను ప్రజలు ఆశీర్వదిస్తే, తన గెలుపుతో పంచాయతీ లో గల అనేక స్థానిక సమస్యలకై తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానంటూ, వాటిని పరిష్కరించే దిశగా నడుస్తానని, అన్ని వర్గాల ప్రజలకు కావలసిన మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని, గ్రామపంచాయతీని అభివృద్ధి బాటలో నడుపుతానని, ఇది చెప్పను చేసి చూపెడతానని పట్టుదల కలిగిన అభ్యర్థి ని, ప్రజలు గుర్తిస్తే ఈ బరిలో విజయకేతనం ఎగురవేస్తానని తెలియజేశారు, గతంలో కూడా ఎన్నో ప్రజా సమస్యలను తన భుజాలపై వేసుకొని పరిష్కరించాడని, ప్రజలతో, అధికారులతో ఎంతో మంచి సత్సంబంధాలు కలిగిన అభ్యర్తి సేవా గుణం, మంచి పేరున్న వ్యక్తిగా గుర్తింపు అందరికీ



తెలిసిన విషయమే, మన బారేగూడ జీపీ లో ఇప్పటి వరకు ఎన్నో ఏళ్లుగా ఇటువంటి ఎన్నికలు జరగలేదని అందువలన ఊహించిన స్థాయిలో బారేగూడ పంచాయతీ పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులకు నోచుకోలేదని, జరగబోతున్న ఈ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాకరమైనవని, ప్రజలపై నమ్మకంతో విశ్వాసంతో వారికి మంచి చేయాలనే ఆలోచనతో సర్పంచ్ అభ్యర్థిగా రంగంలో దిగుతున్నఅభ్యర్థి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాడని, ప్రజల కోసం పనిచేస్తానని, ప్రజా సమస్యలకై పోరాడుతాడని, వారి నమ్మకాన్ని నిలబడతాడంటూ. ప్రజలలో ఇంతటి అనూహ్యస్పందన కలిగిన వారికి గెలుపు ఎప్పుడు వెన్నంటే ఉంటుంది అంటూ పలువురు అభిప్రాయపడ్డారు.

# మంచిర్యాల లో డిసెంబర్ 2న దివ్యాంగులకు జిల్లాస్థాయి ఆటల పోటీలు

**మంచిర్యాల జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్**

**మంచిర్యాల ,29,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 2 న జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులకు జూనియర్స్ (18 సం.ల లోపు బాల బాలికలకు వేరువేరుగా), సీనియర్స్ (18 సం.ల నుండి 54 సం.ల వరకు మహిళలు, పురుషులకు వేరువేరుగా) విభాగాలలో ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాటల పోటీలలో పాల్గొనదలచిన దివ్యాంగులు సదరం / యు డి ఐ డి, ఆధార్ కార్డులను తీసుకొని డిసెంబర్ 2 నాడు ఉదయం 9 గంటలకు హాజరుకావాలని, మొదటి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. అంధులకు రన్నింగ్, షార్ట్ పుట్, చెస్, బధిరులకు రన్నింగ్, షార్ట్ పుట్, జావెలిన్ త్రో, శారీరక దివ్యాంగులకు షార్ట్ పుట్, జావెలిన్ త్రో, క్యారమ్స్, బుద్ధి మాంద్యం దివ్యాంగులకు రన్నింగ్, షార్ట్ పుట్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఇతర వివరాలకు జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.






# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో మెగా రక్తదాన శిబిరం.

**జన్నారం,నవంబర్29(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ కస్తూరి సతీష్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ మరియు మండల లయన్స్ క్లబ్ వారు సంయుక్తంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 70 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కస్తూరి సతీష్ మాట్లాడుతూ రక్తహీన వ్యాధిగ్రస్తులకు రక్తాన్ని అందించాలని ఉద్దేశంతో పాఠశాలలో స్టూడెంట్ లెడ్ మూమెంట్ కార్యక్రమాల ద్వారా ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అత్యవసర సమయాల్లో రక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణాలను కాపాడవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ, వైద్య సిబ్బంది కమలాకర్, అరుణ, పల్లవి ,రెడ్ క్రాస్ సభ్యులు కాసర్ల శ్రీనివాస్ మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ లో కలమడుగు పాఠశాల విద్యార్థినికి ప్రథమ స్థానం



**జన్నారం,నవంబర్29(ప్రజాజ్యోతి):** జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సైన్స్ సెమినార్ లో ప్లాస్టిక్ వాడకం తగ్గించడం అనే అంశంలో కలమడుగు ఉన్నత పాఠశాల కు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని మంతెన అభిజ్ఞ మొదటి స్థానంలో నిలిచింది. జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య చేతుల మీదుగా బహుమతి అందుకున్నట్లు కలమడుగు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి తెలిపారు. ఈ సందర్భంగా జన్నారం మండల విద్యాధికారి ఎన్. విజయ్ కుమార్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కట్ట రాజమౌళి లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా విద్యాబోధన చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా మొదటి స్థానం సాధించిన విద్యార్థిని మంతెన అబిజ్ఞ ను మరియు గైడ్ టీచర్ ముల్కల్ల తిరుపతి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన అసిస్టెంట్ సూపెరిండెంట్ కు " సిక్కా " ఆద్వర్యం లో ఆత్మీయ సన్మానం



**మంచిర్యాల ,29,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ ఏరియా ,న్యూ టెక్ గనిలో శనివారం పదవి విరమణ చేసిన అసిస్టెంట్ సూపెరిండెంట్ జి నరసింహామూర్తి – ఉషశ్రీ దంపతులను ఏరియ సింగరేణి క్లరికల్ అసోసియేషన్ (సిక్కా) ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు .సింగరేణిలో 35 సంవతరాల పాటు సుధేర్ఘంగా విదులను నిర్వహించిన సేవలను ఈ సందర్భంగా ఆయన సింగరేణి సంస్థకు చేసిన సేవలను కొనియాడారు. ఆయన అనుభవాలను స్ఫూర్తిగా తీసుకుని తోటి సిక్కా ఉద్యోగులు ముందుకు నడావాలని వక్తలు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కన్నం సాంబయ్య, కోతి శ్రీధర్, జిల్లాల రవి, బద్రి బుచ్చయ్య, సిరాంచెట్టి తిరుపతయ్య, సారంగపాని, ఏ. అశోక్, సాయి రాజేష్, కే. వెంకటేశ్వర్లు, ఓలపు అనూష,దత్త సాయి కీర్తి, మినిస్టరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామగుండం మణుగూరు రైల్వే లైన్ కు గ్రీన్ సిగ్నల్

- ఫలించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పోరాటం



**మంచిర్యాల ,29,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** దాదాపు పదేళ్లకుగా పెండింగ్‌లో ఉన్న రామగుండం%-%మణుగూరు కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర రైల్వే శాఖ నుంచి ఇన్-ప్రిన్సిపల్ అప్రూవల్ (సూత్రప్రాయ ఆమోదం) లభించింది. ఎంపీ గడ్డం వంశీకృష్ణ పోరాట ఫలితంగానే రైల్వే సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతున్నాయని హర్షం వ్యక్తం చేస్తున్న పెద్దపల్లి ప్రజలు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్ ) ఇప్పటికే సిద్ధమైందని, సుమారు 4 వేల కోట్ల వ్యయంతో ఈ కొత్త రైల్వే మార్గాన్ని త్వరలో ప్రారంభించేందుకు రైల్వే శాఖ ముందుకు రావడం చారిత్రక పరిణామమని ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఈ రైల్వే లైన్ సింగరేణి కార్మికులకు, సింగరేణి ప్రాంత ప్రజలకు,బొగ్గు రవాణాకు ఎంతో ఉపయోగపడటమే కాకుండా ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడతాయని, దేశంలోనే అతిపెద్ద పండగ అయిన సమ్మక్క సారక్క జాతరకు వెళ్ళే వేలాదిమంది ప్రయాణికులకు ఈ రైల్వే లైన్ గొప్ప అవకాశమన్నారు .దీంతో మంథని,మేడారం భక్తులకు ప్రత్యేక కనెక్టివిటీ పెరుగుతుందన్నారు .గత పదేళ్లలో వెనుకబడిన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంలో భాగంగానే తాను ఈ ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టానని ఎం పి తెలిపారు .పెద్దపల్లి%-%మంచిర్యాల ప్రాంతాల్లో రైల్వే లైన్స్, రోడ్లు, ఎన్ ఎచ్ -63 అభివృద్ధి లాంటివి కూడా తన ప్రధాన అజెండా అని ఎం పి తెలిపారు.

## రాష్ట్ర జిడిపి వృద్ధికి అవసరమైన విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందించింది

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- విద్యుత్ రంగంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్




**మంచిర్యాల ,29,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర జిడిపి వృద్ధికి అవసరమైన విద్యుత్ అవసరాలను తీర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు .ప్రజా భవన్‌లో శనివారం సాయంత్రం విద్యుత్ రంగంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తో పాటు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా డిప్యూటీ సీఎం పలు విషయాలను వివరించారు .ప్రపంచంలో అత్యంత అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడేలా, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు .3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యానికి చేరాలంటే రాష్ట్ర జీఎస్డీపి ఏటా కనీసం 30 శాతం పెరగాలని, ఈ వృద్ధికి అనుగుణంగా విద్యుత్ వినియోగం ప్రతి సంవత్సరం సగటున 10 శాతం పెరుగుతుందని అంచనా అని, అందువల్ల 2047 నాటికి రాష్ట్రానికి 1 లక్షా 39 వేల మెగావాట్లకు పైగా విద్యుత్ అవసరం ఉంటుందన్నారు .ప్రస్తుతం తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 27 వేల 769 మెగావాట్లుగా ఉందని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఉత్పత్తి%-%వినియోగం%-%అవసరాలపై సమగ్ర ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వివరించారు .

## ఎన్నికల ఏర్పాట్ల పై సమగ్ర సమీక్ష

**జైపూర్: నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** జైపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం అధికారులు సమన్వయ సమావేశం నిర్వహించారు,సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలకు కావాల్సిన ఏర్పాట్ల పై అధికారులు సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ఏవైనా అవాంఛనీయ పరిస్థితులు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నామినేషన్ కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు పూర్తిచేయాలని, ప్రజలకు నామినేషన్ కేంద్రాల వివరాలు విస్తృతంగా చేరేలా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, షెడ్లు వంటి మూలభూతి సౌకర్యాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ వనజరెడ్డి,సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్‌కుమార్,సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్,ఎంపీవో బాపురావు, సంతోష్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.






## ప్రతి ఉద్యోగికి పదవి విరామణ తప్పని సరి

- శ్రీరాంపూర్ -1వ గని మేనేజర్ ఆత్మ రాం సహ్ని

**మంచిర్యాల ,29,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** ఉద్యోగం లో చేరిన ప్రతి ఒక్క ఉద్యోగికి పదవి విరామణ తప్పని సరి అని శ్రీరాంపూర్ 1వ గని మేనేజర్ ఆత్మ రాం సహ్ని అన్నారు . శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్ పి- 1వ గని ఆవరణలో లో శనివారం నవంబర్ నెలలో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగి, ట్రామర్ కార్మికుడు అజ్మీర శంకర్ కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గని మేనేజర్ ఆత్మ రాం సహ్ని పాల్గొన్నారు, గని వెల్ఫేర్ ఆఫీసర్ అరుణ్ తేజ గారు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గని అధికారులు సేఫ్టీ ఆఫీసర్ చంద్ర ముర్ము, అండర్ మేనేజర్లు మోహన్ రెడ్డి, శ్రీనివాస్, అజయ్, శశికాంత్, పిట్ ఇంజనీర్ శంకరయ్య, రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ కాంతి కుమార్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి పిట్ సెక్రటరీ దాడి రాజయ్య, తోటి ఉద్యోగులు పాల్గొని సన్మాన గహీత ట్రామర్ కార్మికుడు అజ్మీర శంకర్ దంపతులను ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి....

టీయూడబ్ల్యూజే ( ఐజేయూ ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్

**వాంకిడి,నవంబర్ 29( ప్రజా జ్యోతి ):** జర్నలిస్టుల సమస్యలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీయూడబ్ల్యూజే ( ఐజేయూ ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలో జర్నలిస్టుల మహా ధర్నాకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రంలో బతుకులు మెరుగు పడతాయని తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉద్యమ కాలంలోనూ, ఆ తర్వాత పదేళ్ల పాలనలోనూ బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమైపోయాయని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో ప్రయాణించడం దారుణమన్నారు. అక్రెడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్దరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 3 తేదీన హైదరాబాద్ లోని సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్ చారి, రాధాకృష్ణ చారి, సినియర్ పాత్రికేయులు దుర్గం సునీల్ , పాత్రికేయులు అల్లోజ రవీంద్ర చారి, విభుతి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీడీఓ సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన అధికారుల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల




**సిర్పూర్ (టి)నియోజక వర్గం నవంబర్ 29, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఎంపీడీఓ పి సత్యనారాయణ అధ్యక్షతన అధికారులకు, గ్రామపంచాయతీ సెక్రెటరీలకు స్థానిక సంస్థల సర్పంచ్, వార్డ్ మెంబర్ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలకు కావాల్సిన సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, ముఖ్య అతిథులుగా పాల్గొని తహసిల్దార్ రహీముద్దీన్,ఎంపీడీఓ,పి,సత్యనా రాయణ,ఎన్నికల జోనల్ మోహ మ్మద్ అబ్దుల్ ఆసిఫ్, సీనియర్ అసిస్టెంట్ సదాశివ్,ఎంపీఓ వినోద్ లతో కలిసి అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ.. సిర్పూర్(టి)మండల కేంద్రంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో 6 క్లస్టర్లు,144 వార్డు స్థానాలకు స్థానిక ఎన్నికలో అవాంఛనీయ పరిస్థితులు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నామినేషన్ కేంద్రాలలో అవసర మైన సౌకర్యాలు,భద్రతా ఏర్పాట్లు పూర్తిచేయాలని,ప్రజలకు నామినే షన్ కేంద్రాల వివరాలు విస్తృతం గా చేరేలా ప్రచారం నిర్వహించా లని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు,విద్యుత్, మరుగు దొడ్లు,షెడ్లు వంటి మూలభూతి సౌకర్యాలు తప్పనిసరిగా ఏర్పా టు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీలు,తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజనంలో నిర్లక్ష్యం.. కౌటాల హెచ్ఎం సస్పెన్షన్

**చింతల మానేపల్లి,:నవంబర్ 29,(ప్రజాజ్యోతి).:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకౌటాల జడ్పీ హెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహించినందుకు గాను కౌటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీ హెచ్ ఎస్) ప్రధానోపాధ్యాయుడు ( జి హెచ్ ఎం) నారాయణ్ సింగ్‌ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పాఠశాల విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్ జే డి) కె. సత్యనారాయణ రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలు: గత శుక్రవారం .2025నవంబర్ 28న పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, “పురుగుల అన్నం – నీళ్ల చారు” పెడుతున్నారంటూ విద్యార్థులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ విషయంపై పత్రికలలో ప్రతికూల కథనాలు రావడంతో విద్యాశాఖ సీరియస్‌గా స్పందించింది. విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించినందుకు గాను హెచ్ఎం నారాయణ్ సింగ్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సస్పెన్షన్ కాలంలో అధికారుల అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆదేశించారు.



Present: K. Satyanarayana Reddy

Date: 29-11-2025.

Rc.No.3857/A1/2025

Sub:- Public Services – Sri B. Narayan Singh, GHM, Gr.II, ZPHS Koutala, Koutala(m), Kumuram Bheem Asifabad – Suspension from service - Orders – Issued.

Ref:- 1 Adverse news published in Sakshi & Eenadu daily news papers on 29.11.2025 with the captions "Purugula annam- Neella charu & Pradhana Rahadari pai Vidyarthula Dharna" respectively regarding improper implementation of Mid Day Meal in ZPHS Koutala on 28.11.2025.
2 Letter from MEO Koutala, Dt:28.11.2025 addressed to the DEO KB Asifabad.
3 Memo No.CDSE/MDM/SPL/2025/, Dt:29.11.2025 of DSE, TG, Hyderabad.

@@

Whereas, it has come to the notice of the under signed that, the students of ZPHS Koutala, Koutala(M) of Kumuram Bheem Asifabad District have staged Dharna on road on 28.11.2025 about non providing quality Mid Day Meal and not following the Menu in the school and an adverse news was published in the daily news papers on 29.11.2025 in the matter, which shows gross negligence in performing the legitimate duties by Sri B. Narayan Singh, GHM, Gr.II, ZPHS Koutala, Koutala(m), Kumuram Bheem Asifabad District.

And whereas, the under signed who is competent authority after careful consideration of the available material and having due regard to the circumstances of the case is satisfied that it is necessary to place Sri B. Narayan Singh, GHM, Gr.II, ZPHS Koutala, Koutala(m), Kumuram Bheem Asifabad District under suspension with immediate effect pending enquiry/disciplinary action in the public interest.

Now therefore, in exercise of powers conferred by Sub Rule (1) (C) of Rule 8 of TGCS(CCA) Rules 1991, the under signed being the competent authority hereby place the said Sri B. Narayan Singh, GHM, Gr.II, ZPHS Koutala, Koutala(m), Kumuram Bheem Asifabad District under suspension with immediate effect and he shall continue to be under suspension until the conclusion of the disciplinary proceedings / termination of all proceedings relating to the charges.

It is further ordered that during the period of this order remains in force, Sri B. Narayan Singh, GHM, Gr.II, ZPHS Koutala, Koutala(m), Kumuram Bheem Asifabad District shall not leave the headquarters without obtaining the prior permission from the undersigned. Further, he is eligible for subsistence allowance during the period of his suspension as per Rule (FR 53).

The receipt of the proceedings should be acknowledged.

Sd/-K. Satyanarayana Reddy,
Regional Joint Director of
School Education, Warangal.

To
Sri B. Narayan Singh, GHM, Gr.II, ZPHS Koutala, Koutala(m), Kumuram Bheem Asifabad District
(through District Educational Officer, KB Asifabad)
Copy to the District Educational Officer, KB Asifabad with a request to serve the orders to the individual and submit the acknowledgement to this office.
Copy submitted to the Director, School Education, TG, Hyderabad for favour of information
Copy to the file.

# కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఫుల్.. కొనేవారు నిల్



**జన్నారం,నవంబర్29(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్ని వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిండుగా ఉన్నప్పటికీ, కొనేవారు లేరని బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి జాడి గంగాధర్ ఆవేదన వ్యక్తం చేశారు. తిమ్మాపూర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులు వరి ధాన్యం ఆరబోసుకుని, తూకం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. అధికారులు తక్షణమే స్పందించి, ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు...

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిక.....



**చింతలమానేపల్లి:నవంబర్ 29,(ప్రజాజ్యోతి):ప్రతినిధి :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం కర్జెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చౌదరి నారాయణ, చౌదరి లక్ష్మినారాయణ,డోకే లక్మాజీ, గోగుల గణపతి,టెకం బాణయ్య,గోమాసీఆశోక్,కుమ్మరి బీజ్జు, దుర్గం బాబురావు,మౌలాకౌర్ శంకర్, ఇస్తారు గార్లు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సి దండే విట్టల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# మంచిర్యాల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్ష దివాస్ కార్యక్రమం

**మంచిర్యాల ,29,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** నవంబర్ 29 రోజు(దీక్ష దివస్)పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్ష దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, చెన్నూర్ మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్, మంచిర్యాల, బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్యలు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి మూడు నియోజకవర్గాల బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం అని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.



# కుటుంబం కోసం సమయాన్ని కేటాయించాలి

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**మంచిర్యాల ,29,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం ఉద్యోగవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు కుటుంబ సభ్యుల కోసం ఎక్కువ సమయం కేటాయించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్లో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి శనివారం ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఏ ఆర్ ఎస్ఐ ఫారికొద్దిన్, కమీషనరేట్ అర్మడ్ బెల్లంపల్లి ని పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడంతోపాటు జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనన్నారు. ఉద్యోగవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి విధి నిర్వహణ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్న దంతోపాటు కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించిన వారేనన్నారు. వీరు రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని కొనియాడారు. ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతోపాటు ఇప్పటి నుంచి వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవితం గడపాలని సీపీ ఆకాంక్షించారు.

# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**- వెంకటేశ్వర్లు, ఏసీపీ జైపూర్**



**చెన్నూరు నవంబర్ 29(ప్రజాజ్యోతి) :** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో శనివారం రోజున భీమారం మండలం బూరుగుపల్లిలో పోలీసు మరియూ ఎక్సైజ్ అధికారులతో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 26 ద్విచక్ర వాహనాలు, 5లీటర్ల లిక్కర్ తో పాటు 10లీటర్ల నాటుసారాను సీజ్ చేసి, 5వందల లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నేరాల నియంత్రణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించామని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని, ప్రజలంతా సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుడుంబా తయారు చేసినా అమ్మినా కఠిన ఉపేక్షించబోమని ఏసీపీ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ సిఐ నవీన్, ఎస్సైలు శ్వేత, సుబ్బారావు, శ్రీధర్, రాజేందర్ మరియు ఎక్సైజ్ ఎస్సైలు శంకర్, మనిషా రాథోడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని తెలంగాణ భవన్‌లో దీక్షా దివస్ వేడుకలు

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 29 ప్రజా జ్యోతి:** కుమురం భీం ఆసిఫాబాద్ పట్టణంలోని తెలంగాణ భవన్‌లో, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం "దీక్షా దివస్" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొన్నారు. నాయకులు ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కె.సి.ఆర్. చిత్రపటానికి పాలాభిషేకం చేసి దీక్షా దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కె.సి.ఆర్. చేసిన నిరంతర ఉద్యమం, ప్రజలను ఏకం చేసి సాగించిన పోరాటం గురించి నాయకులు ప్రసంగించారు. కె.సి.ఆర్. చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రాష్ట్ర నిర్మాణంలో కీలక మలుపుగా నిలిచిందని వారు గుర్తుచేశారు. ఉద్యమంలో పాల్గొని బలిదానాలు చేసిన కుటుంబాలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా స్మరించారు. కార్యక్రమం లో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ ఎస్ పార్టీలో చేరిక...

**చింతలమానేపల్లి,:నవంబర్ 29,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండల కేంద్రానికి చెందిన మాదవి తులస్యకర్, సుగంధ డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో లో కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ ఎస్ పార్టీలో ఆహ్వానించి వారికీ చింతలమానేపల్లి కేంద్ర సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలోసిర్పూర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ కన్వీనర్ లేండుగురే శ్యాం రావు. మండల అధ్యక్షుడు లహంచు, సీనియర్ నాయకులు ఆడవాళ బాణయ్య, జాడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాల్లో తొలి విడత సర్పంచ్ ఎన్నికల కోసం కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియ

**తొలి రెండు రోజుల్లో సర్పంచ్ 124, వార్డ్ మెంబర్లకు 236 నామినేషన్లు**

**మంచిర్యాల ,29,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లాల్లో తొలి విడత సర్పంచ్ ఎన్నికల కోసం నామినేషన్ ప్రక్రియ కొనసాగుతున్నది . జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ ప్రతి రోజు నామినేషన్ ప్రక్రియను స్వయంగా పర్య వేక్షిస్తున్నారు . డిసెంబర్ 11 న జరిగే తొలి విడత సర్పంచ్ ఎన్నికల కోసం మొదటి ఫేజ్ నామినేషన్ గురువారం నుంచి అనగా నవంబర్, 27 నుంచి దరఖాస్తుల స్వీకరణ జిల్లలో ప్రారంభం అయింది . 16 మండలాలలో జరుగనున్న సర్పంచ్ ఎన్నికలకు గాను మొదటి రోజు దండేపల్లి మండలం తో పాటు హాజీపూర్, జన్నారం ,లక్షట్టిపేట మండలాల్లో గల మొత్తం 90 సర్పంచులకు గాను 25 మంది , 816 వార్డ్ మెంబర్లకు 14 మంది నామినేషన్ లను వేశారు . ఇక రెండవరోజు 28 నాడు సర్పంచు ఎన్నికకు 99 మంది వార్డ్ మెంబర్లకు 222 మంది తమ నామినేషన్లను వేశారు . తొలి విడత ఎన్నిక కోసం మూడవ రోజైన చివరోజు శనివారం సర్పంచు, వార్డ్ మెంబర్ల వివరాలు అందాల్సి ఉన్నది.

# కాంట్రాక్ట్ ఉద్యోగుల వైద్య సేవల పై సమీక్ష..

**మందమర్రి, నవంబర్ 29(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం కాంట్రాక్టు ఉద్యోగులు, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏరియా అధికారులు ఎస్.ఓ.టు జీఎం జి.ఎల్. ప్రసాద్, బెల్లంపల్లి ఏరియా ఎస్.ఓ.టు జి.ఎం కె. రాజామల్లు, ఈ.ఎస్.ఐ ఆసుపత్రి గోదావరిఖని బ్రాంచ్ మేనేజర్ ఈ.కిరణ్ కుమార్ కాంట్రాక్టర్లతో ఈ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ.కిరణ్ కుమార్ మాట్లాడుతు కాంట్రాక్ట్ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు అందిస్తున్న ప్రయోజనాలను వివరించారు. ఎంప్లాయ్ స్టేట్ ఇన్సూరెన్స్ స్కీం పథకంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు బీమా బెనిఫిట్స్, ప్రసూతి ప్రయోజనం, వైద్య ప్రయోజనం, సూపర్ స్పెషాలిటీ ట్రీట్మెంట్ ప్రయోజనం, లైఫ్ టైం పెన్షన్ ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ సెక్రెటరీ రామకృష్ణాపూర్ అక్బర్ అలీ, డీ.జీ.ఎం పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సీనియర్ పి.ఓ సందీప్, సీనియర్ పి.ఓ శంకర్, రామ్ నరేష్, సుదర్శన్, సి.వి రమణ, ఇప్పకాయల లింగయ్య పాల్గొన్నారు.

